# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 23-12-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్రాన్ని డ్రోన్ తయారీ కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
2. **విశాఖపట్టణంలో పెసా మహోత్సవ్‌ను కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ముక్తా శేఖర్ ప్రారంభించారు.**
3. **ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతున్నాయని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.**
4. **విద్యార్థులకు ఉన్నత విద్య, వైద్యం, ఉత్తమ చికిత్స లక్ష్యంగా ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు.**
5. **భారత మాజీ ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావు వర్ధంతి ఈరోజు.**

==========================

రాష్ట్రాన్ని డ్రోన్ తయారీ కేంద్రంగా మార్చడమే ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యలయంలో టెక్ విద్యార్థులతో దృశ్య మాధ్యమం ద్వారా క్వాంటం టాక్ కార్యక్రమంలో ఈరోజు మాట్లాడారు. అమరావతిలో త్వరలో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. విద్య, వైద్య, ఔషధాల రూపకల్పనలోక్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రం కీలకంగా మారుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేస్తూ..

వాయిస్ .. 30 సెకన్లు

అనంతరం ఆయన అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఏఐ విధానంపై ఐఐటీ మద్రాసు బృందంతో సమావేశం అయ్యారు. ఈ మధ్యాహ్నం ఆర్టీసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహిస్తారు.

--------------------------

షెడ్యూల్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ – పెసా చట్టం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్టణంలో ఈ రోజు పెసా మహోత్సవ్ ను కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ముక్తా శేఖర్ ప్రారంభించారు. 'పెసా ఉత్సవ్'లో భాగంగా ఆర్కే బీచ్ లో 'పెసా' వాక్ ను ఆమె ప్రారంభించారు.

రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరుగుతాయని, గిరిజన క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయని ముక్తా శేఖర్ పేర్కొంటూ..

వాయిస్ .. 30 సెకన్లు

ఈ కార్యక్రమంలో పది రాష్ట్రాల నుంచి పంచాయతీల ప్రతినిధులు, క్రీడాకారులు, సాంస్కృతిక కళాకారులు పాల్గొంటున్నారు. కబడ్డీ, ఆర్చరీ పోటీలు, గిరిజన సంస్కృతులను, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రదర్శనలు, పంచాయతీలకు సంబంధించిన అంశాలపై కార్యశాల నిర్వహిస్తున్నారు.

---------------------------

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతున్నాయని సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన ఈరోజు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే సామాజికంగా అభివృద్ధి చెందుతారని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొంటూ..

వాయిస్ ..25 30 సెకన్లు

---------------------------

విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్స లక్ష్యంగా ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం ( పీపీపీ ) విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు. విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ తో కలిసి ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్ల భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకోస్తామని మంత్రి స్పష్టం చేశారు.

---------------------------

విజయవాడలోని ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియంలో జనవరి రెండో తేదీ నుంచి 12వ తేదీ వరకు 36వ పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు విజయవాడ బుక్ ఫెస్టివల్ కార్యదర్శి లక్ష్మణ్ రావు తెలిపారు. విజయవాడలోని VBFS కార్యాలయంలో 36వ పుస్తక మహోత్సవం వాల్ పోస్టర్‌ను ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 300 మంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొంటారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాహిత్య అభిమానులు, కళాకారులు, రచయితలు, పుస్తకాభిమానులు, అధికారులు, విద్యార్థులు పాల్గొని ఈ పుస్తక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని బుక్ ఫెస్టివల్ కార్యదర్శి లక్ష్మణ్ రావు కోరుతూ..

వాయిస్ .. 25 సెకన్లు

---------------------------

భారత మాజీ ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావు వర్ధంతి ఈరోజు. 1921 జూన్ 28వ తేదీన తెలంగాణలోని నర్సంపేట మండలం, లక్నేపల్లి గ్రామంలో జన్మించిన ఆయన... న్యాయవాద విద్యనభ్యసించారు.

అనంతరం, స్వాతంత్రోద్యమం, తెలంగాణ విమోచన ఉద్యమంలో పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర ప్రభుత్వంలో పలు కీలక పదవులు నిర్వహించిన నరసింహారావు... 1991వ సంవత్సరంలో దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి 1996 వరకు కొనసాగారు. ఆయన హయాంలో పలు ఆర్థిక సంస్కరణలు అమల్లోకి వచ్చాయి. సాహిత్య రంగానికి సేవ చేయడమే కాకుండా బహుభాషా కోవిదుడిగా సుపరిచితులు. పీవీ నరసింహారావు 2014వ సంవత్సరం డిసెంబరు 23వ తేదీన తుదిశ్వాస విడిచారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో 'కరెంటోళ్ళ జనబాట' కార్యక్రమాన్ని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిన్న ప్రారంభించారు. తిరుపతి జిల్లా మొగరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం 'కరెంటోళ్ళ జనబాట' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారించేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 129వ సంచిక ఈనెల 28వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు 26వ తేదీ వరకు పంపవచ్చు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పొడి వాతావరణం నెలకొనే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ...

..వాయిస్.. 21 సెకన్లు

=====================